RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 346 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 07-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## నీలగిరి నిత్యపద్యం


**ఆటవెలది**

సంస్కృతులను మనము సలుపుచు ,పరులకు
నేర్పవలయు సుమ్ము నేర్పుగాను
మనము వాని విడిచి జనులకు చెప్పగా
వినరుగాక వినరు విశ్వమందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## ఢిల్లీ అసెంబ్లీలో భద్రతా వైఫల్యం

- ఇనుప గేటును ధ్వంసం చేస్తూ దూసుకెళ్లిన కారు
- కారు సీజ్..నిందితుడి అరెస్టు

న్యూఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ వద్ద భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. మాస్క్ ధరించిన ఓ వ్యక్తి వేగంగా కారు నడుపుతూ అసెంబ్లీ గేటును ఢీకొట్టి లోపలికి దూసుకెళ్లాడు. అనంతరం స్పీకర్ విజయేందర్ గుప్తా కార్యాలయం బయట పుష్పగుచ్ఛం ఉంచి, కారుపై సిరా విసిరి..అదే కారులో పరారయ్యాడు. వాహనానికి ఉత్తర్‌ప్రదేశ్ రిజిస్ట్రేషన్ ప్లేటు ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని చెప్పారు. వాహనం కోసం గాలింపు చర్యలు ప్రారంభించిన ఢిల్లీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఫోరెన్సిక్ బృందంతో పాటు బాంబు స్క్వాడ్ అసెంబ్లీలో తనిఖీలు చేపట్టాయి. పుష్పగుచ్ఛంలో ఏమీ లభ్యం కాలేదని అధికారులు తెలిపారు.

-మిగతా 2 లో

# హామీలు నెరవేరుస్తున్నాం



- ప్రతి రెండు నెలలకోసారి వస్తాం.. నిధులు ఇస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- తుమ్మిడిహెట్టి, ప్రాణహిత నిర్మాణానికి సర్వే : పిప్రి గ్రామ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.225 కోట్లతో బాసర సరస్వతీ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

### మేం పాలకులం కాదు.. ప్రజా సేవకులం

ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాలకులుగా కాకుండా ప్రజా సేవకులుగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన తీసుకురావడానికి చేసిన పోరాటంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం సీఎం పర్యటనలో భాగంగా నిర్మల్ జిల్లా బాసరలో రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయం పునర్నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. మనుమడికి ఆలయంలో అక్షరభ్యాసం చేయించారు. అనంతరం రూ.1,250 కోట్లతో బోథ్ నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత బజార్‌హత్నూర్ మండలం

-మిగతా 2 లో

ఆదిలాబాద్ ప్రజల గుండెల నిండా అభిమానం






## వర్షం కారణంగా కేకేఆర్, పీబీకేఎస్ మ్యాచ్ రద్దు

- ఐపీఎల్ 2026లో తొలి 'వాష్ అవుట్'
- 3.4 ఓవర్లకే ముగిసిన ఆట..
- ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయింపు

న్యూఢిల్లీ,

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో తొలిసారిగా ఓ మ్యాచ్ వర్షార్పణం అయింది. సోమవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచుకు వర్షం అంతరాయం ఏర్పడింది. కేకేఆర్ బ్యాటింగ్ చేస్తుండగా 3.4 ఓవర్లలో 25/2 పరుగులు వద్ద వర్షం అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత వాన మళ్లీ తగ్గలేదు. దీంతో అంపైర్లు మ్యాచును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు.ఈ మ్యాచులో తొలుత టాస్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఇన్నింగ్స్ 3.4 ఓవర్ల వద్ద వర్షం ఎంట్రీ ఇచ్చింది. దీంతో ఇరు జట్ల ఆటగాళ్లు మైదానాన్ని వీడారు.

-మిగతా 2 లో



## 9 మంది పోలీసులకు ఉరిశిక్ష..


- తండ్రీకొడుకుల లాకప్ డెత్ కేసులోమదురై కోర్టు సంచలన తీర్పు

మదురై:

తండ్రీ కొడుకుల లాకప్ డెత్ కేసులో తొమ్మిది మంది పోలీసులకు ఉరిశిక్ష విధిస్తూ తమిళనాడులోని మదురై మొదటి తరగతి జిల్లా, సెషన్స్ కోర్టు సోమవారం సంచలన తీర్పు చెప్పింది. అలాగే వారికి రూ.కోటి జరిమానా విధించింది. బాధిత కుటుంబానికి ఆ మొత్తం చెల్లించాలని ఆదేశించింది. కొవిడ్ సమయంలో తమ దుకాణాన్ని తెరచి ఉంచారన్న ఆరోపణలపై జయరాజ్, అతని కుమారుడు బెనిక్స్‌ను తుత్తుకూడి జిల్లా సాతన్‌కుళం పోలీసులు 2020 జూన్ 19న స్టేషన్‌కు తీసుకు వచ్చారు.ఆ రోజు రాత్రంతా వారిని చితకబాది మరునాడు కోవిపట్టి సబ్‌జైల్‌కు తరలించారు. తీవ్ర గాయాలతో కోవిపట్టి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ బెనిక్స్ జూన్ 22న మరణించగా, అతని తండ్రి జయరాజ్ ఆ మరునాడు కన్నుమూశాడు.

-మిగతా 2 లో

## పాములు, మొసళ్లతో సరిహద్దు కాపలా!..



### అక్రమ చొరబాట్లను అడ్డుకునేందుకు బీఎస్ఎఫ్ యోచన

న్యూఢిల్లీ,

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో చొరబాటుదారులను నిరోధించడానికి పాములు, మొసళ్లను వినియోగించాలని సరిహద్దు భద్రతా దళ (బీఎస్ఎఫ్) వర్గాలు యోచిస్తున్నాయి. నదీతీర, చిత్తడి నేలల్లో చొరబాట్లను నిరోధించడానికి ఒక సహజ నిరోధంగా వీటిని వినియోగించాలని ఈ యోచన చేస్తున్నారు. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులో సంప్రదాయ ఫెన్సింగ్ వేయడానికి వీలుకాకుండా బలహీనమైన ప్రదేశాలు ఉన్నచోట వీటిని ఉంచాలని భావిస్తున్నారు. కాగా, 4,096 కి.మీ పొడవున ఉన్న సరిహద్దులో 175 కి.మీలు నదీతీర, చిత్తడి నేల ప్రాంతాలు

-మిగతా 2 లో

## తాత్కాలిక సంధికి నో!

### యుద్ధానికి శాశ్వత ముగింపు కావాలి

- ట్రంప్ కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన ఇరాన్
- యుద్ధం ముగింపునకు 10 డిమాండ్లు
- పాకిస్థాన్ ద్వారా అమెరికాకు చేరవేత
- ఇరాన్ నిర్ణయంపై ట్రంప్ అసంతృప్తి
- భారీ మూల్యం తప్పదని హెచ్చరిక
- ఒక్క రాత్రిలో ఇరాన్ మొత్తాన్ని నాశనం చేస్తామని వార్నింగ్



న్యూఢిల్లీ,


అమెరికా నుంచి వచ్చిన కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇరాన్ సోమవారం తిరస్కరించింది. తన ప్రతిస్పందనను పాకిస్థాన్ ద్వారా అమెరికాకు తెలియచేసినట్లు ఇరాన్ అధికారిక వార్తాసంస్థ ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ(ఇర్నా) తెలిపింది. తాత్కాలిక ఒప్పందానికి ఇరాన్ ఇష్టపడడం లేదని, యుద్ధానికి శాశ్వత ముగింపు అవసరమని

-మిగతా 2 లో

## చందమామ చెంతకు ఆర్టెమిస్-2

- నేడు తిరుగు ప్రయాణం..
- 10న ల్యాండింగ్

2 లో






## ఫుడ్‌సేఫ్టీ కోసం ప్రత్యేక వ్యవస్థ

- రంగంలోకి 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు
- ఐదు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ వాహనాలు
- రూ.15 కోట్లతో 3 కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ

హైదరాబాద్

డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టుగా, ఫుడ్ సేఫ్టీ కోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సంకల్పించారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ తెలిపారు. శాస్త్రీయ అధ్యయనం అనంతరం, త్వరలోనే ఒక కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి.. ఆహార కల్తీ కేటుగాళ్లపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

-మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌తో దోస్తీ

### 'కాంగ్రెస్ గెలవాలని పాక్ కోరుకుంటోంది'

- పాక్ స్క్రిప్ట్‌తోనే ప్రతిపక్షాల ప్రెస్ మీట్లు
- ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ పాటే పాడింది
- అస్సాం గడ్డపై మోదీ సంచలన ఆరోపణలు:
- అస్సాం ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,

కాంగ్రెస్ పార్టీ కి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం అస్సాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోదీ.. దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ పాటే పాడిందని

-మిగతా 2 లో



## కోహెడ భూములపై కన్నేశారా?

- రూ.3 వేల కోట్ల స్థల విక్రయానికి యత్నం
- ప్రభుత్వం వెనక్కి తగ్గాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

తుర్కయంజాల్

కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు కేటాయించిన సుమారు రూ.3 వేల కోట్ల విలువైన సుమారు 200 ఎకరాల భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ కోహెడ మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అంత ర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్ నిర్మాణానికి రూ.1000 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం టెండర్లు పిలవకుండా భూముల విక్రయానికి ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. కొద్దిమంది దళారుల ప్రయోజనాల కోసం లక్షలాది మంది రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ సమీపంలోని విలువైన భూములను విక్రయించి, ఇతర ప్రాంతాలకు మార్కెట్‌ను మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

-మిగతా 2 లో

# కరీంనగర్‌లో నీటి గోసపై రవీందర్ సింగ్ ఆగ్రహం



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నగరంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందని, పాలకుల అసమర్థత వల్ల ప్రజలు చుక్క నీటి కోసం అల్లాడుతున్నారని మాజీ మేయర్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన మున్సిపల్ ఫిల్టర్ బెడ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ నెలకొన్న అపరిశుభ్రత, నిర్వహణ లోపాలపై అధికారులను నిలదీశారు.డ్యామ్‌లో 7.5 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ప్రజలకు రెండు రోజులకు ఒకసారి కేవలం 20 నిమిషాలే నీటిని వదులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్చకపోవడం వల్ల కలుషిత నీరు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.ప్రతిరోజూ ఇంటింటికీ నీరు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అమృత్ పథకం నిధులు ఏమయ్యాయని నిలదీశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రవీందర్ సింగ్ హెచ్చరించారు.

# పింఛన్ కోసం ప్రజావాణికి చేరిన 15 ఏళ్ల తేజస్విని ఆర్తనాదం



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తపల్లికి చెందిన 15 ఏళ్ల తేజస్విని తన తల్లితో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసింది. పుట్టుకతోనే దివ్యాంగురాలైన తేజస్విని తన దైనందిన పనుల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. తండ్రి లేని లోటు, ఆర్థిక ఇబ్బందుల మధ్య తల్లి ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటోంది.తేజస్విని తల్లి మాట్లాడుతూ పెరుగుతున్న వయస్సుతో పాటు వైద్య ఖర్చులు భారమవుతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే దివ్యాంగుల పింఛన్ మంజూరు చేస్తే తమకు ఎంతో ఆసరాగా ఉంటుందని కన్నీటి పర్యంతమై వేడుకున్నారు.చదువుకోవాల్సిన వయసులో మంచానికే పరిమితం కాకుండా మెరుగైన జీవనం సాగించేందుకు అధికారుల చొరవ అవసరమని స్థానికులు కోరుతున్నారు. సామాజిక కార్యకర్తలు జిల్లా యంత్రాంగాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి తేజస్వినికి పింఛన్‌తో పాటు అవసరమైన ఇతర ప్రభుత్వ పథకాలను అందించాలని అభ్యర్థించారు.తేజస్విని సమస్య త్వరగా పరిష్కారం కావాలని, ఆమెకు తగిన సహాయం అందాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# యువత క్రీడా రంగంలో రాణించాలి

**- జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన గిరిజన విద్యార్థి రేవంత్**
**- రేవంత్ ను సత్కరించిన పాపిశెట్టి రాము**




**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

దేశమే గర్వించేలా యువకులు క్రీడా రంగంలో రాణించాలని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. తెలంగాణ టచ్ రగ్బీ అసోసియేషన్ తరపున ఈనెల 9 నుండి 12 వరకు జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ లో జరగనున్న 1వ జాతీయ రగ్బీ టోర్నమెంట్ కు ఆమనగల్లు మున్సిపాలిటీ చంద్రయన్ పల్లి తండాకు చెందిన రేవంత్ సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము సోమవారం రేవంత్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి తనవంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ప్రతీ ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొన్నప్పుడే మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. నేర్చుకోవాలనే కోరిక, ఆడి గెలవాలనే పట్టుదల ఉంటే పల్లె నుంచి కూడా జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు పాషా తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సభ



**బోడుప్పల్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ మాట్లాడుతూ, అబ్బాయికి 21, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకపోతే ఆ వివాహాలు చట్టరీత్యా చెల్లవని తెలిపారు. చిన్న వయసులో పెండ్లి వల్ల శారీరక సమస్యలు వస్తాయని హెచ్చరించారు.నల్సార్ యూనివర్సిటీ న్యాయవాది బాలకృష్ణ మాట్లాడుతూ, బాల్య వివాహం పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందని, ఎక్కడైనా ఇలాంటి వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎన్జీఓ సీఈఓ శోభారాణి, బోడుప్పల్ సర్కిల్ అధికారులు పాల్గొన్నారు. సభలో బాల్య వివాహాల నిర్మూలనకు గట్టి సందేశం వెలువడింది.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మర్రిగూడ, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: మర్రిగూడ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రతినిధి అమరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించారు.కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# చండూరులో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చండూరు, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

చండూరు మండలంలోని చామలపల్లి గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ముదిగొండ ఆంజనేయులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి విశేష స్పందన



**నల్లగొండ ఏప్రిల్ 06 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**

నల్గొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ఫిర్యాదుదారులు పోటెత్తారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ స్వయంగా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 113 ఫిర్యాదులు అందాయి. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 61 దరఖాస్తులు రాగా, ఇతర శాఖలకు సంబంధించి52 వినతులు వచ్చాయి.

# ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా 5% రాయితీ సద్వినియోగం చేసుకోవాలని మేయర్ పిలుపు



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మేయర్ కొలగని శ్రీనివాస్ రెవెన్యూ అధికారులతో కలిసి పౌర సేవా కేంద్రాన్ని సందర్శించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు చెల్లిస్తున్న కౌంటర్లను పరిశీలించి, ప్రజలు ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా 5% రాయితీతో పన్నులు చెల్లిస్తున్న వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కల్పిస్తున్న రాయితీ అవకాశాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. సీనియర్ సిటిజన్లు, పౌరులు సౌకర్యవంతంగా పన్నులు చెల్లించేందుకు అదనపు కౌంటర్లు, త్రాగునీరు, కూలర్లు, బెంచిలు వంటి వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించడం ద్వారా నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని, రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకోవచ్చని మేయర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్, ఆర్వో శివప్రసాద్, కార్పొరేటర్లు కాజ రమ, శివరాం, బండ రమణారెడ్డి, భారీ అపర్ణ, జితేందర్, చంద్ర, సోమిడి వేణు తదితరులు పాల్గొన్నారు.


# రేకుర్తి--విద్యానగర్ 22/ఏ భూ బాధితుల కీలక సమావేశం



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలోని గిరి హోటల్‌లో రేకుర్తి మరియు విద్యానగర్ 22/ఏ భూ బాధితుల సమావేశం జరిగింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి సుమారు 80 మంది భూ బాధితులు హాజరై తమ సమస్యలను, అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు చూపిన స్పందన, అధికారుల తీరుపై విస్తృతంగా చర్చించారు. గతంలో చేపట్టిన ఆందోళనలు, వినతిపత్రాల ఫలితాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఉధృతం చేయాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్, పచ్చునూరి నరేందర్, అందె శ్యాం సుందర్, ఆకుల కృష్ణ, రవి, పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, రమణా రెడ్డి, రాగి రఘునందన్ తో పాటు రేకుర్తి మరియు విద్యానగర్ భూ బాధితులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి రీ సర్వే చేపట్టాలని డిమాండ్



**పాలకుర్తి, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పాలకుర్తి మండలం కన్నాల గ్రామం వద్ద రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం వలన రైతులు భూములు, ఇండ్లను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం సమర్పించి రీ సర్వే చేపట్టి ఎలాంటి నష్టం వాటిల్లకుండా బ్రిడ్జి నిర్మించాలని రైతులు కోరారు.ఎన్నో ఏళ్లుగా ఇక్కడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లేక ప్రయాణికులు గేటు పడితే గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, ప్రజాప్రతినిధుల ఒత్తిడితో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్రం వద్ద అనుమతులు తీసుకువచ్చారని, ప్రస్తుతం సర్వే ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలిపారు. అయితే ఈ నిర్మాణం వలన కొందరు రైతులు తమ భూములు, ఇండ్లను పూర్తిగా కోల్పోతున్నారని, సంతకాలు సేకరించి రీ సర్వే చేసి నష్టం లేకుండా బ్రిడ్జి నిర్మించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


## కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం

- సిపిఐ విమర్శ



**మర్రిగూడ, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం సోమవారం రామిడి భూపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేట్ శక్తులకు వరాలిస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతోందని తీవ్రంగా విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం శివన్నగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సాగునీరు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం లారీ తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డీటీ



**మర్రిగూడ, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలోని పౌరసరఫరాల గిడ్డంగి నుంచి తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని సోమవారం ఎన్ఫోర్స్మెంట్ డిటి మాచవ రఘునందన్ తనిఖీ చేశారు. తనిఖీల్లో రికార్డులు పరిశీలించడంతో పాటు జిపిఎస్ సాంకేతికతను కూడా పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, బియ్యం సరఫరా సక్రమంగా జరగాలని డ్రైవర్‌కు సూచించారు. అక్రమాలకు తావు లేకుండా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలి



**హైదరాబాద్ ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పెండింగ్ డిఏ ఏరియర్స్, ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ అలవెన్స్, సరెండర్ లీవ్ లకు సంబంధించిన అదనపు బడ్జెట్ వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ కి రెప్రజెంటేషన్ చేయడం జరిగింది. ప్రిన్సిపాల్ సెక్రెటరీ తప్పకుండా విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోపి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ , పి ఎం టి ఏ టి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్ పాల్గొన్నారు.

## మిట్ట ఆంజనేయస్వామి మహిమలకు ఆకర్షితులై పెబ్బేరు లో భక్తుల రద్దీ



**పెబ్బేరు ఏప్రిల్ 06( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి మహిమలకు ఆకర్షితులై భక్తులు భారీగా తరలివచ్చారు. తండోపతండాలుగా చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. తమ కోరికలు నెరవేరుతాయనే విశ్వాసంతో భక్తులు స్వామిని కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు భోజన సదుపాయాలు కల్పించి, సేవా కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా,డిండి మండల కేంద్రంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా మండల కేంద్రం లో అంగడి బజార్ చౌరస్తా వద్ద బీజేపీ జెండా ను బీజేపీ డిండి మండల అధ్యక్షులు సింకర్ సైదాజీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏర్పడి నేటికీ 46 వసంతాలు పూర్తిచేసుకుని 47 వసంతంలోకి అడిగేడుతున్న శుభ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు అందరికీ కూడా పేరుపేరునా శుభాకాంక్షలు..పార్టీ ఏర్పడడానికి అంత్యోదయ అనే ఒక మూల సిద్ధాంతంతో 1980 వ సంవత్సరంలో ఏర్పడి నేడు దేశమంతా కూడా చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఏర్పడింది.. దానికి అనుగుణంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప ప్రజాస్వామ్య దేశం భారతదేశం,ఈ గొప్ప దేశం లో భారతీయ జనతా పార్టీ తన వంతు పాత్రగా పేద ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలని సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు సాగుతూ ఉంది అని పేర్కొన్నారు..
ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ టీ కృష్ణ ,మాజీ ఎంపీటీసీ ఏ టీ రాధిక, కందుకూరు సర్పంచ్ బర్పటి కొండల్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు,వావిళ్ల అంజి యాదవ్,ఎలకుర్తి రమేష్, నల్లగొంత్ల వెంకటయ్య,వ్న దినేష్, గజ్జరి గణేష్,కుంభం రామకృష్ణ, పట్టణ బీజేపీ అధ్యక్షులు సాయి గౌడ్ ,స్థానిక వార్డ్ మెంబెర్, మాదమోని అమృత్, గంగిడి రవీందర్ రెడ్డి,రాఘవ, దండేట్కార్ శ్రీను,తవిటి సందీప్,వావిళ్ల రెనయ్య, ఏషామోని రమేష్ ,కటికర్ల అంజి ,ఎదురు బాస్కర్, జింకా,వావిల్ల శ్రీశైలం,సైదా, అజ్జు,కూరాకుల రెనయ్య, చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే పసుపు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్



**జగిత్యాల, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పసుపు రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే పసుపు రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు. పసుపు ధర క్వింటాలుకు రూ. 12,000 పలుకుతుండటం రైతులకు ఆనందకరమని, కానీ కొంతమంది నాయకులు అసత్య ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆమె విమర్శించారు. రైతులకు కొత్త పంట వేసుకోవాలని చెప్పడం ప్రభుత్వ బాధ్యత అని, వ్యవసాయ విధానం, పెట్టుబడి, లాభం, మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పసుపు రైతుల పోరాటం, పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ప్రధాని మోడీకి పసుపు బోర్డు అవసరాన్ని వివరించడం వల్లే నిజామాబాద్‌లో కేంద్ర పసుపు బోర్డు కార్యాలయం ఏర్పడిందని, ఇది రైతులకు ఎంతో అనుకూలమని ఆమె అన్నారు. గతంలో దళారులు ధరలు నిర్ణయించేవారని, రైతులు నష్టపోయేవారని, కానీ పసుపు బోర్డు ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ డిమాండ్‌ను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించడం, మార్కెటింగ్ నెట్‌వర్క్ నిర్మించడం, ధరలు స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని వివరించారు. ఎమ్మెల్యే అవగాహన లేకుండా రైతులను తప్పుదారి పట్టించడం మానుకోవాలని, రైతులు తెలివైనవారని, ఇలాంటి వ్యాఖ్యలను పట్టించుకోవద్దని బోగ శ్రావణి అన్నారు. పసుపు రైతుల శ్రేయస్సు కోసం పసుపు బోర్డు నిరంతరం పనిచేస్తుందని, రైతులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఆమనగల్లు రచ్చ కట్ట ఆక్రమణపై ఫిర్యాదు






**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లో ఉన్న రచ్చ కట్ట స్థలము ఆక్రమణపై నుండి కాపాడాలని కోరుతూ పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సోమవారం ఎస్. హెచ్. ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, కమిషనర్ శంకర్ నాయక్ లకు వినతిపత్రం అందజేశారు.
ఆమనగల్లు ఊరు ఏర్పాటు జరిగినప్పటి నుండి రచ్చ కట్ట స్థలంలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమావేశాలు అక్కడే జరుగుతాయని వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా రచ్చ కట వెనుక భాగంలోని ఖాళీ స్థలంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించేదని తెలిపారు. ప్రస్తుతం మార్కండేయ యువజన సంఘం తరపున ప్రతి ఏడాది వినాయకుడి మండపం ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి రచ్చ కట్ట స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, అప్పం శ్రీను, కౌన్సిలర్లు మహేష్, మొక్తల వెంకటయ్య, గోరటి నర్సింహా, దుర్గయ్య, అవ్వారి శివలింగం, శ్రీకాంత్ సింగ్, అల్లాజీ గౌడ్, గాజుల శ్రీనివాసులు, చెన్నకేశవులు, ఎంగలి ప్రసాద్, పాతకోట శ్రీశైలం, మహేష్, కోట అశోక్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం ఆరోపణలపై ఖండించిన సీపీ



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గత పదిరోజులుగా శాతవాహన విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రొఫెసర్లపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం స్పందించారు. విశ్వవిద్యాలయంలో ఎలాంటి అనైతిక లేదా చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల సోషల్ మీడియా మరియు ఇతర వేదికల ద్వారా వ్యాప్తి చెందిన సమాచారం అసత్యమని, దీనిపై పోలీసు శాఖ ఇప్పటికే విచారణ జరిపిందని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ఆరోపణలు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేయబడ్డాయని భావిస్తూ, తప్పుడు ప్రచారాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కూడా పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం స్పష్టత ఇచ్చినందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా ప్రారంభమైన హిందూ సమ్మేళనం ప్రచార రథయాత్ర



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవస్థానం నుండి హిందూ సమ్మేళనం ప్రచార రథయాత్ర ఘనంగా ప్రారంభమైంది. మంగళవాయిద్యాల మధ్య, కరతాళ ధ్వనులతో రథాన్ని ప్రముఖులు, భక్తులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ, ఐక్యత కోసం రండి కదిలిరండి అంటూ పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు, ఆధ్యాత్మిక వేత్తలు ప్రసంగించి హిందూ బంధువులంతా ఈ ఆత్మీయ ఆహ్వానాన్ని మన్నించి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాషాయ జెండాలతో అలంకరించిన రథం స్థానిక వీధుల్లో తిరుగుతూ ప్రజలకు కార్యక్రమ వివరాలను తెలియజేస్తోంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# పల్లెపల్లెన బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** భారతీయ జనతా పార్టీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గతంలో కంటే ఈసారి భిన్నంగా పార్టీ కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. సోమవారం మున్సిపాలిటీ వ్యాప్తంగా అన్ని బూత్ స్థాయిలో పార్టీ జెండాను ఆయా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యకర్తలు సైతం తమ ఇళ్లపై పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ జెండాను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆవిష్కరించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ.. త్యాగాల పునాదులపై బీజేపీ ఆవిర్భవించిందని చెప్పారు. ఒకే దేశం, ఒకే ప్రజలు, ఒకే మతం కావాలని కోరిన ఘనత తమ పార్టీదేనని పేర్కొన్నారు. మహనీయుల అవిశ్రాంత సేవ, కృషి ఫలితంగానే జనసంఘ్ నుంచి భారతీయ జనతాపార్టీ ఏర్పడిందని చెప్పారు. రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలు, నయవంచక పాలనపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, గోరటి నర్సింహా, మాజీ కౌన్సిలర్ సభ్యులు చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీకాంత్ సింగ్, అల్లాజీ గౌడ్, మల్లయ్య ప్రశాంత్, రవి రాథోడ్ యాదయ్య, సందీప్, బుచ్చయ్య, గంగిశెట్టి రవి, లక్క, గిరి, పరమేష్ తదితరులు ఉన్నారు.



# పట్టణ సుందరీకరణే లక్ష్యం

- చైర్మెన్ పత్యనాయక్



**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ పేర్కొన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా సోమవారం 6వ వార్డు గుర్రం గుట్ట కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఛైర్మెన్ పత్యనాయక్ మాట్లాడుతూ.. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డేరంగుల వెంకటేష్, వరికుప్పల గణేష్, కొమ్ము ప్రసాద్, డేరంగుల రాము, సురేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ మోసాన్ని ఇంటింటికీ వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన వర్షిత్





**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసం, అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్ లో ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన మీసాల వర్షిత్ టిఎస్ఎస్ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ విద్యా సంఘానికి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఐపీఎస్, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బూటకపు హామీలతో యువతను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. యువ వికాసం, విద్యాజ్యోతి పథకాలు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ యువత ఓట్లు దండుకొంది. అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా ఇంతవరకు వాటి ప్రస్తావనే లేకపోవడం శోచనీయం అన్నారు. అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధోకాను, అవినీతిని ఇంటింటికీ వివరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, కార్యకర్తలు శ్రవణ్, అభినయ్, శివ, భవాని, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎలిగేడు, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎలిగేడు మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కొత్తిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అడ్డగుంట తిరుపతి గౌడ్, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, కోడూరి శ్రీనివాస్, కట్ల ప్రతాప్, బోగె కిరణ్, ఎల్క శంకర్, గడ్డం సతీష్ రెడ్డి, అమరగొండ గంగయ్య, కళ్లెం రత్నాకర్ రెడ్డి, రంగు మణికంఠ, పూరెళ్ల శరత్, మడుపు రాకేశ్, దేవ పవన్, దేవ జశ్వంత్, ఎడ్ల సతీష్, ఆసంపల్లి రవీందర్, ఒజ్జ రాజయ్య, వడ్లూరి ఓదెలు, మీనుగు రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అక్రమ వినియోగంపై ఫిర్యాదు



**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమనగల్లు మున్సిపాలిటీలోని గుర్రం గుట్ట వెనుక సర్వే నం.699/అలో ప్రభుత్వ భూమిని అక్రమంగా వినియోగిస్తున్నారని మండల తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు సోమవారం ఆయా కార్యాలయాల్లో 13వ వార్డ్ కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం ఫిర్యాదు చేశారు. మద్దురి భాను అనే వ్యక్తి భూమిని చదును చేసి గుంటలు చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. దీంతో భవిష్యత్‌లో ప్రభుత్వ అవసరాలకు భూమి లేక అభివృద్ధి దెబ్బతింటుందని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరారు.

# బోడుప్పల్--చిల్కానగర్ రహదారి విస్తరణ పనులు వేగవంతం



**బోడుప్పల్, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మల్కాజ్గిరి నగరపాలక సంస్థ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో బోడుప్పల్--చిల్కానగర్ ప్రధాన రహదారి విస్తరణ కల్వర్టు పనులు సోమవారం పరిశీలనకు వచ్చాయి. మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్, బ్లాక్ ఇంచార్జ్ కొత్త కిషోర్ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్ గుర్రాల రామా వెంకటేశ్ యాదవ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ మాట్లాడుతూ, రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు అధికారులు అంగీకరించారని, ఇకపై పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. కల్వర్టు పనులు పూర్తయినందున త్వరలో రహదారి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎలిగొండయ్య, సునిల్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో వైభవంగా జోగెత్తుట



**ఎలిగేడు, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో సోమవారం ఉదయం జోగెత్తుట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరేణుక--జమదగ్ని కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బైండ్ల పూజారులు పుట్టకు దాని పోయిట, జోగెత్తుట, సాయంత్రం లందకాడికి పోవుట పుట్ట వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.మంగళవారం ఎల్లమ్మ బోనాలు, బుధవారం శ్రీరేణుక--జమదగ్ని కళ్యాణం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెర్ల వెంకటేశ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పల్లెర్ల వెంకటయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర సదానంద గౌడ్, కార్యవర్గ సభ్యులు పల్లెర్ల మొగిలి గౌడ్, కాట అంజయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళాకారుడికి ఆర్థిక సాయం అందించిన పాపిశెట్టి రాము



**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తాండూరు మండలం పాపకల్ గ్రామానికి చెందిన కళాకారుడు శ్రీశైలం రోడ్డు ప్రమాదంలో గాయాలుపడి వెల్దండ మండల పరిధిలోని యెన్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము సోమవారం హాస్పిటల్ చేరుకొని శ్రీశైలం ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రోడ్డు ప్రమాదంపై ఆరా తీశారు. శ్రీశైలం కు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్, జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య గౌడ్, శ్రీను నాయక్, కళాకారులు శేఖర్ రాథోడ్, జగన్, బాలస్వామి, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మోదీ



**ఆమనగల్లు, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రధాని మోదీ దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటారని 11వ వార్డు మాజీ కౌన్సిలర్ బైకాని యాదమ్మ శ్రీశైలం యాదవ్ అన్నారు. సోమవారం బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీ 185 బూత్ అధ్యక్షుడు బైకాని అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. పార్టీని ముందుకు నడిపించడమే కాకుండా దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మొదట ఇద్దరు ఎంపీలతో మొదలైన పార్టీ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి చరిత సృష్టించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం బీజేపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సముద్రాల వెంకటేష్ ,రామదాసు, జగదీశ్వర చారి, పెద్దయ్య, ఎర్రవోలు యాదయ్య, బైకాని శేఖర్, బి నారాయణ, నందు, మంగలి శేఖర్, గోజే ఆనంద్, బొక్క శ్రీశైలం, కుందేళ్ళ నర్సింహా, బన్నీ యాదవ్, గంజి శ్రీను, కొండల్ రెడ్డి, బాలు నాయక్ తదితరులు ఉన్నారు.

# మామిడితోట వేలం పాడిన వ్యక్తి మృతి



మృతుడు ముత్యం లచ్చయ్య

**ఎలిగేడు, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన ముత్యం లచ్చయ్య (50) మామిడితోట వేలంపాటలో నష్టపోయి సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.గ్రామస్థుల వివరాల ప్రకారం, గ్రామపంచాయతీకి చెందిన 22 ఎకరాల మామిడితోటను రూ.7 లక్షలకు పైగా వేలంలో దక్కించుకున్న లచ్చయ్య, రూ.3 లక్షల అడ్వాన్స్ చెల్లించాడు. అయితే తోటలో మామిడికాయలు అంతంత మాత్రంగానే కాసి, ఇటీవల భారీ గాలులతో కాయలు నేలరాలడంతో అపార నష్టం సంభవించింది.ఈ ఆర్థిక నష్టంతో తీవ్ర టెన్షన్‌కు గురైన లచ్చయ్య శనివారం బీపీ పెరిగి ఆసుపత్రిపాలయ్యాడు. కరీంనగర్ ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.మామిడితోటకు చెల్లించిన రూ.3 లక్షల అడ్వాన్స్‌ను ప్రభుత్వం తిరిగి ఇవ్వాలని, నిరుపేద కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# దామరచర్లలో గంగమ్మ తల్లి గుడి దర్వాజా ప్రతిష్ట



**దామరచర్ల, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణంలో భాగంగా దర్వాజా ప్రతిష్ట కార్యక్రమం సోమవారం గ్రామంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని దర్వాజాను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గంగమ్మ గుడి నిర్మాణం పూర్తయ్యే వరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, యాదవుల ఆరాధన స్థలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంటు రేణుక సిరి, మాజీ సర్పంచ్ బంటు కిరణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గాలి విజయ్, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెల్దండలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్దండ, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కురుమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలను కొనసాగించేలా ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బాలస్వామి, జంగయ్య యాదవ్, రామస్వామి, తాటికొండ కృష్ణ రెడ్డి, వార్డు సభ్యులు రాఘవ రెడ్డి, రాజు, రవి కుమార్, శివ ప్రసాద్, రాఘవేందర్, వంశీ, లక్ష్మణ్, శ్రీను, సైదులు, శివ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సకల వసతులతో ఆరుట్లలో తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్

-త్వరలో సీఎం రానుండడంతో వేగంగా సాగుతున్న పనులు



**ఇబ్రహింపట్నం, ఏప్రిల్ 06(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభిస్తున్నారు. త్వరలో ఈ స్కూల్ సందర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానుండడంతో అందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి . పనులను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి స్వయంగా అక్కడే ఉంటూ పనులను పర్యవేక్షిస్తున్నారు ప్రయివేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని రకాల వసతులతో ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గత రెండు రోజులుగా అక్కడే ఉంటూ చిన్న పిల్లలు ఆడుకునే పార్కు మరియు ఫుట్ బాల్ బాక్స్ క్రికెట్ బాస్కెట్ బాల్ తదితర క్రీడా ప్రాంగాణాల ఏర్పాట్లు గ్రీనరీ పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట పేరెంట్స్ కమిటీ సభ్యులు చిందం శ్రీశైలం ,నూకం మల్లేష్, మాడపాకుల యాదగిరి ,ఆరుట్ల వార్డు సభ్యులు కొండిగారి శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# అంబరాన్నంటిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్దండ, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి బీజేపీ పార్టీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సామాన్య కార్యకర్తలే పార్టీకి బలమని, దేశ ప్రయోజనాలే పరమావధిగా బీజేపీ పని చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ వేడుకలో మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు బెక్కరి సురేష్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గణేష్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, గంగాధర్ రావు, సాంబయ్య గౌడ్, శివశంకర్, శేఖర్ గౌడ్, రాజేంద్ర గౌడ్, ఐలేన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-- పాల్గొన్న శ్రీరాములు అందెల



**సరూర్‌నగర్, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ మండల కేంద్రంలోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్గుల్ డివిజన్‌లో బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి, సుస్థిర పరిపాలనకు కట్టుబడి పనిచేస్తోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నారని వివరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తినిచ్చే రోజు అని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బలమైన భారత నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత, శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, ప్రధాన కార్యదర్శి ఏల్చల సుదర్శన్ రెడ్డి, మాజీ సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, సీనియర్ నాయకులు మర్రి అంజిరెడ్డి, రేసు నరసింహా రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు బిట్టు, తిరుపతి సంతోష్ ముదిరాజ్, కుంటి భాస్కర్, మహేందర్, తోట అరేందర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్, శివ ముదిరాజ్, యాతం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంపై యువజన కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

**హుస్నాబాద్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ పట్టణంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నబోయిన విద్యాసాగర్ యాదవ్ టిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గత 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డులు, వృద్ధులకు కొత్త పెన్షన్లు, నిరుద్యోగ భృతి, మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో ప్రజలకు న్యాయం జరగలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై భారీగా ఖర్చు చేసి ప్రభుత్వ ధనాన్ని





వృథా చేశారని, ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచి మూసివేత దశకు తీసుకువచ్చారని విమర్శించారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి, పెన్షన్లు మూడు నెలలకు ఒకసారి మాత్రమే చెల్లించడం, రైతులకు రుణమాఫీ హామీ అమలు చేయకపోవడం, నిరుద్యోగులకు భృతి ఇవ్వకపోవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టులతో అణచివేయడం గత ప్రభుత్వ విధానమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన వారు వాటిని దెబ్బతీశారని ఆయన అన్నారు. పది సంవత్సరాల పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం చేయలేని వారు ఇప్పుడు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని చెన్నబోయిన విద్యాసాగర్ యాదవ్ పేర్కొన్నారు.

# ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**అమరాబాద్, మార్చ్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భువనగిరి శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ వీరమాధవ్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, సిబ్బంది ఆయనతో కలిసి





ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ చరిత్ర, నిత్య అన్నదానం, జరుగుతున్న ప్రత్యేక పూజలు, అభివృద్ధి పనుల గురించి ఆయన తెలుసుకున్నారు. స్థానిక అచ్చంపేట శాసన సభ్యుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టితో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలుసుకొని చైర్మన్ వీరమాధవ్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు పవన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనమా, మున్సిపల్ స్టోర్ రూమా?

## -- సిపిఐ నిరసన



**మహబూబాబాద్, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు గాంధీ పార్క్‌లో అసంపూర్తిగా వదిలేసిన అంబేద్కర్ భవన్‌ను వెంటనే అభివృద్ధి చేయాలని, గాంధీ పార్క్‌ను ప్రజలకు విడుదల చేయాలని, కొత్తగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 33వ వార్డు కౌన్సిలర్ బి. అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2017--18లో ప్రజా ప్రతినిధులు అక్రమంగా అంబేద్కర్ భవన్‌ను కూల్చివేసినప్పటి నుంచి సిపిఐతో పాటు ఇతర పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ, పనులు ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు. "అంబేద్కర్ భవనమా, లేక మున్సిపల్ స్టోర్ రూమా?" అని ప్రశ్నిస్తూ, భవనంలో మున్సిపల్ సామగ్రి నిల్వ చేయడం దుర్వినియోగమని పేర్కొన్నారు. అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ, తొమ్మిది నెలల క్రితం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించిన కూరగాయల మార్కెట్ ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడం వెనుక కారణం ఏమిటో ప్రజలకు చెప్పాలని, వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, చైర్పర్సన్, కమిషనర్ చొరవ చూపి పనులను పూర్తి చేయాలని, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, 18వ వార్డు కౌన్సిలర్ దేశపల్లి నవీన్, 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా, శ్రావణ్ వెలుగు, అబోతు అశోక్, కేదాసు రమేష్, నీలం వెంకటేశ్వర్లు, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, పరిదల రజిత, మంద శంకర్, తండా శ్రీనాథ్, రవిచంద్రబోస్, బండి వెంకటరమణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారం - ఆరోగ్యకరమైన సమాజం




**మహబూబాబాద్, ఏప్రిల్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు "ఈట్ రైట్ వాక్" కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. రవి రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు. కళాకారుల బృందం పాటలు, డప్పు చప్పుళ్లతో ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ జిల్లా కోర్టు వద్ద ప్రారంభమైన వాక్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత ఆహారం, పోషకాహారపు అలవాట్లు, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డా. రవి మాట్లాడుతూ, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, నిల్వలో పరిశుభ్రత పాటించడం, కాలపరిమితి ముగిసిన పదార్థాలను వాడకూడదని సూచించారు. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. లైసెన్సు కలిగిన, పరిశుభ్రమైన ఆహార కేంద్రాల నుంచే ఆహారం కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర మాట్లాడుతూ, "ఈట్ రైట్" వంటి కార్యక్రమాలు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంలో, సురక్షిత ఆహార సంస్కృతిని నెలకొల్పడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా. జగదీశ్వర్, జిల్లా అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం లో బీజేపీ 47వఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )** యాచారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యాచారం మండలం తమ్మలోనిగూడ గ్రామం బూత్ నెం12 13.బీజేపీ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ దెంది నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా తీసుకొని పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలనే "అంత్యోదయ" సిద్ధాంతంతో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని, దేశాన్ని ప్రపంచ వేదికపై గౌరవప్రద స్థాయికి తీసుకెళ్లడంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ కాలే శ్రీశైలం మాట్లాడుతూ....దేశ సమగ్రాభివృద్ధికి బీజేపీ ఎంతోకృషిచేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ,ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని ఎంతో కృషి చేస్తున్నారని బీజేపీ పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేంది కొండల్ రెడ్డి, వార్డు మెంబర్స్ చెట్టే సతీష్ కుమార్ ,దేంది సౌమ్య, గంగుల ప్రమీల ,తోట్ల వెంకటమ్మ, భూతు అధ్యక్షులు గంగల శేఖర్ గౌర శ్రీశైలం ,మేకం పరమేశ్ ,కాలే శివ ,మేకం జంగయ్య , వెంకటేష్ , సురేష్ ,రమేష్ , జెన్నీ, రాజేష్ , ఐలేష్ , జస్వంత్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. చివరగా, దేశ సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ముగిసింది.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




**హైదరాబాద్, ఏప్రిల్ 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా సమాచార హక్కు చట్ట సాధన కమిటీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ నాయకత్వంలో ఆర్‌టీఐ అవగాహన మహాసదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సులో ఆర్‌టీఐ చట్టం ప్రాముఖ్యత, వినియోగం, ప్రజల హక్కులు, బాధ్యతలపై విస్తృత చర్చలు జరిగాయి. తెలంగాణ ఆర్‌టీఐ కమిషనర్లు పి.వి. శ్రీనివాస్ రావు, మొహాసిన పర్వీన్, దేశాల భూపాల్, రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి కార్యకర్తలు, నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సదస్సును మరింత ప్రాముఖ్యంగా నిలిపారు. జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్‌టీఐ చట్టం ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన సాధనమని, ప్రతి పౌరుడు ప్రభుత్వ వ్యవస్థలపై ప్రశ్నలు అడిగి పారదర్శకతను సాధించవచ్చని తెలిపారు. ప్రజలకు తమ హక్కులపై పూర్తి అవగాహన ఉంటే అవినీతి తగ్గి, సమాజంలో న్యాయం, సమానత్వం పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా నిధుల వినియోగంపై సమాచారం పొందేందుకు ఆర్‌టీఐ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు ఈ చట్టాన్ని ఉపయోగించి సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. సదస్సులో పాల్గొన్న నాయకులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆర్‌టీఐ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు చట్టపరమైన హక్కులపై అవగాహన పెంచి, ప్రతి ఒక్కరు తమ హక్కులను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మహాసదస్సు ద్వారా పాల్గొన్న వారిలో ఆర్‌టీఐ చట్టంపై మరింత చైతన్యం పెరిగి, ప్రజల హక్కుల సాధనలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.. యాచారం లో ఘనంగా వేడుకలు



**ఇబ్రహింపట్నం, ఏప్రిల్ 06 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** : బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు . ఈ సంద్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ.. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చింతపల్లి లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**నల్లగొండ జిల్లా, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )** భారతీయ జనతా పార్టీ (దీజీూ) 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చింతపల్లి గ్రామంలో 38,39,40 బూతులలో బూత్ అధ్యక్షులు పాలకుర్ల రాజు , మొగిలమోని మల్లేష్ , గజ్జె అభినవ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిధిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సమ్మిడి ప్రకాష్ రెడ్డి , బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ నాయకులు హాజరై మాట్లాడుతూ అగ్రనేతలైన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి,మాజీ హోం మంత్రి లాలకృష్ణ అద్వానీ ల నేతృత్వంలో పార్టీ పురుడు పోసుకుని అంచలంచలుగా ఎదిగి ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ గా రికార్డు సాధించిందన్నారు. ప్రధాని మోదీ భారతదేశాన్ని వరల్డ్ లో కీర్తించబడేలా పాలన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తిత్వం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెనమోని రాములు ,శివర్ల రమేష్ ,దావా శ్రీనివాస్ ,కుకుడపు రామకృష్ణ , వెన్నం శేఖర్ , కుంభం శ్రీనివాస్ రెడ్డి , ఎం జహంగీర్, ధరణిపతి రమణారావు, మొర వెంకటరమణ, జక్కుల రమేష్ , ఎర్ర వెంకయ్య, బొడ్డు మహేష్, సోమరాజు ప్రదీప్ , గుండ్లపల్లి లక్ష్మణ్, మొగిలమోని రవి, కడారి కృష్ణ , బాల్ జంగయ్య,మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే బీజేపీ బలపడింది..





**ఇబ్రహింపట్నం ఏప్రిల్ 06 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అత్యంత శక్తివంతమైన రాజకీయ పార్టీగా బలపడిందని దీజీవీ మండల కార్యదర్శి బన్నే శివ మోడీ అన్నారు. యాచారం మండల నక్కర్త మేడిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 23 24 25 26 బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కొంపోజు శ్రీనివాస్ చారి,బన్నే సురేష్, వినోద్ చారి వంగూరి శ్రీశైలం ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు. 11 వార్డు సభ్యులు వంగూరి మనోహర్ జంగయ్య యాదవ్, కందికొండ సుధాకర్ మాట్లాడుతూ...కేవలం రెండు లోక్‌సభ స్థానాల నుండి ప్రారంభమైన పార్టీ, నేడు దాదాపు 300 స్థానాలకు ఎదిగి, దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు రాబోయే ఎన్నికల్లో 4వ సారి సైతం భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రయ్య, మొగిలామోని మల్లేష్ యాదవ్ బన్నే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ అవగాహన సదస్సు



**హుస్నాబాద్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వర్లు వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమాలను పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10,000 జరిమానా విధించబడుతుందని, తలకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, లైసెన్స్ లేని వారు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని చెప్పారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


# కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణం

**- ప్రజావాణిలో మహిళ విన్నపం**




**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని తన కుటుంబ స్థలంపై న్యాయస్థానంలో కేసు కొనసాగుతుండగా, అవతలి పక్షం అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని ఈదుల ఎల్లమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఓఎస్ నెంబర్ 962 ఆఫ్ 2021 కింద కోర్టులో విచారణ జరుగుతున్న స్థలంలో ఇందిరమ్మ గృహం పేరుతో నిర్మాణాలు కొనసాగుతున్నాయని, గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు.తీర్పు వచ్చే వరకు ఎలాంటి నిర్మాణాలు జరగకుండా స్టే విధించాలని, అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఆమె అధికారులను కోరారు. ఇది తన రెండవ వినతి అని, న్యాయం చేయాలని వేడుకుంటూ ఎల్లమ్మ వినతిపత్రంలో పేర్కొన్నారు.

# తారక హోటల్‌లో అగ్నిప్రమాదం



**కరీంనగర్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరంలోని ప్రధాన బస్టాండ్ సమీపంలో ఉన్న తారక హోటల్‌లో ఆదివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి, భారీగా పొగలు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.అప్రమత్తమైన ప్రజలు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.ప్రాణనష్టంపై ఇంకా పూర్తి స్పష్టత రాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ ఆరోపణ



**హుస్నాబాద్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని, అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని, వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని విమర్శించారు. రైతులకు ఎకరాకు రూ.6000 పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి మూడు విడతలుగా నిధులు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యువతకు జాబ్ కాలెండర్, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహనిర్మాణ పథకం, భూ సమస్యల పరిష్కారం వంటి హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని మండిపడ్డారు.మండలంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదని, అర్హులైన అభ్యర్థులందరికీ వెంటనే పెన్షన్లు అందించాలని కోరారు. పేదలకు గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని, రెవెన్యూ సదస్సులో సమర్పించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదని, ఆదాయం, కుల, నివాస ధృవీకరణ పత్రాల జారీ లో తీవ్ర జాప్యం జరుగుతోందని, అర్హులు నష్టపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, మాజీ ఎంపీటీసీ కుంట మల్లయ్య, బూతగడ్డపు బాలరాజ్, కన్నె శంకర్, భాషవేణి వెంకటేష్, రత్నాకర్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పుట్ట కొమురయ్య, మొరుగు రవీందర్, గంటల రాజేందర్, కొన్నబోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి/కరీంనగర్/హుస్నాబాద్, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. పెద్దపల్లి పట్టణంలోని 15వ వార్డులో పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల కృషితోనే పార్టీ బలపడిందని, కుటుంబ రాజకీయాలకు భిన్నంగా బీజేపీ సిద్ధాంతాలపై నడుస్తుందని అన్నారు.కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ భగత్ నగర్‌లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో కమలం జెండా ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ 47 ఏళ్ల ప్రస్థానం ఎన్నో మైలురాళ్లను దాటుకొని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం విశ్వగురువుగా మారుతోందని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పార్టీ స్థాపన నుంచి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ నాయకత్వంలో విస్తరించి, నేడు మోడీ నేతృత్వంలో సబ్కా సాత్--సబ్కా వికాస్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు దొంత కర్ణకర్, ముదిగిరి రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. కార్యకర్తలు ఉత్సాహభరితంగా పాల్గొని పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గుంటూరుపల్లి 6వ డివిజన్‌లో కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈస్ట్ జోన్ అధ్యక్షుడు అవుదుర్తి శ్రీనివాస్, కార్పొరేటర్ మేకల వెంకటేష్, రైల్వే బోర్డు సభ్యుడు పాశం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్న 12 వేల మంది విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ, గురుకుల, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహిస్తూ ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న విషయాలు కూడా సోషల్ మీడియాలో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వంటలో ఉపయోగించే పదార్థాలు పరిశుభ్రంగా నిల్వ చేయాలని, మాంసాహార వంటకాలు ప్రత్యేక శ్రద్ధతో తయారు చేయాలని, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీస్తాయని హెచ్చరించారు.ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి, చెల్లింపులు సమయానికి చేస్తున్నందున నిర్ణయించిన మెనూను 100 శాతం పాటించాలని, అన్ని విద్యాసంస్థలు ఒకే మెనూను అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరావృతం కాకుండా ప్రతిరోజూ అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రమోద్ కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి

**- ఆకుల స్వామి వివేక్ పటేల్**



**పెద్దపల్లి, ఏప్రిల్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇటీవల కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం సమర్పించారు.వ్యవసాయ అధికారులతో వెంటనే మండలాల్లో పంట నష్టాన్ని అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించి, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేతికొచ్చిన పంట కళ్ల ముందే రాలిపోతుండటంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మక్కజొన్న, పప్పుధాన్యాలు నేలకూలిపోవడం, మామిడి రాలిపోవడం, మిర్చి, పత్తి వంటి వాణిజ్య పంటలు నాణ్యత కోల్పోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టపోయారని వివరించారు. ముఖ్యంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట నష్టపోయిందని, నష్టపరిహారం కింద ఎకరాకు రూ.40 వేల రూపాయలు ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో బాధితుల వద్దకే పోలీస్ సేవలు



**అమరాబాద్, మార్చ్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ తెలిపారు. ఈ విధానం ద్వారా పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితుల వద్దకే పోలీసులు వెళ్లి ఫిర్యాదు నమోదు చేస్తున్నారు.నాగర్‌కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం ప్రధానంగా బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, లైంగిక దాడులు, ఎస్సీ/ఎస్టీ అఘాయిత్యాలు, చోరీలు, దోపిడీలు, వృద్ధులపై నేరాలు వంటి కేసుల్లో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చని వివరించారు. అలాగే డౌరీ, బాల్య వివాహాలు, ర్యాగింగ్ వంటి ప్రత్యేక చట్టాల పరిధిలోని కేసులు కూడా ఈ విధానంలో నమోదు చేయబడతాయని చెప్పారు.ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించడం ద్వారా కేసులపై వేగంగా చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. బాధితులు నిర్భయంగా ముందుకు వచ్చి ఈ సేవను వినియోగించుకోవాలని కోరారు.ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్ ద్వారా సమస్యలను వెంటనే పరిష్కరించడం మా లక్ష్యం అని డీఎస్పీ శ్రీనివాస్ స్పష్టం చేశారు.